RNI-TELTEL/2017/72695

24 జూన్ 2023

# శుభ తెలంగాణ

శనివారం | మేడ్చల్

ఎడిటర్: ఎన్ సీ శేఖర్

సంపుటి : 6, సంచిక :109

వెల: 4 రూ/.

Website: www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

## కేసీఆర్ కు షాక్ ఇచ్చిన ఆ నలుగురు..!

**కేసీఆర్ మిత్రులు క్రమంగా దూరమవుతున్నారు.. వెన్నంటి ఉంటామని భరోసా ఇచ్చిన వాళ్లంతా వెనుదిరిగి చూడకుండా వెళ్లిపోతున్నారు. మొన్న జేడీఎస్ అధినేత కుమారస్వామి దూరమైన విషయం తెలిసిందే. శుక్రవారం (జూన్ 23న) ఢిల్లీ సీఎం కేజ్రీవాల్, జార?ండ్ సీఎం హేమంత్ సోరేన్, ఎస్పీ అధినేత అఖిలేశ్ యాదవ్ పాట్నాలో నితీశ్? కుమార్ నిర్వహించిన ప్రతిపక్షాల సమావేశానికి హాజరయ్యారు. పార్టీల పరంగా ఆప్, జేఎంఎం, సీపీఐ, సీపీఎం, జేడీఎస్, ఎస్పీ కేసీఆర్ కు దూరమయ్యాయని ఈ సమావేశంతో స్పష్టమైంది. ఈ మీటింగ్ కు సీఎం కేసీఆర్ కు, ఏపీ సీఎం జగన్ కు, టీడీపీ అధినేత చంద్రబాబుకు ఆహ్వానం అందలేదని సమాచారం.**

- మొన్న ఖమ్మంలో బీఆర్ఎస్ మీటింగ్ కు హాజరు
- నిన్న పాట్నా మీటింగ్ లోనూ ప్రత్యక్షం
- నితీశ్ సమావేశానికి అఖిలేశ్, కేజ్రీవాల్ హాజరు
- ప్రతిపక్షాల మీటింగ్ కు వెళ్లని సీఎం కేసీఆర్
- సమావేశానికి దూరంగా ఉన్న ఎంఐఎం
- ఏపీ నుంచి వైఎస్సార్ సీపీ, టీడీపీ గైర్హాజరు



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** జాతీయ స్థాయిలో తన మిత్రపక్షాలుగా సీఎం కేసీఆర్ ప్రచారం చేసుకున్న వాళ్లంతా క్రమంగా దూరమవుతున్నారు. పార్టీ ఆవిర్భావం పేరుతో తెలంగాణ భవన్ లో నిర్వహించిన సమావేశానికి హాజరైన జేడీఎస్ అధినేత కుమార స్వామి ఆ తర్వాత జరిగిన ఖమ్మం సభలో కనిపించలేదు. మొన్న ఖమ్మం సభలో పాల్గొన్న ఆప్, సమాజ్ వాదీ, సీపీఐ, సీపీఎం, పార్టీలు ఇవాళ నితీశ్? కుమార్ ఏర్పాటు చేసిన ప్రతిపక్షాల సమావేశానికి హాజరయ్యారు. ఈ సమావేశానికి సీఎం కేసీఆర్ వెళ్లలేదు. ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి వైయస్ జగన్, తెలంగాణ ముఖ్య మంత్రి కేసీఆర్, ఒడిశా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్,

వివరాలు 2లో..



వారు చనిపోయారు..

## ‘టైటాన్’ కథ విషాదాంతం

- ఫలించని అన్వేషణ
- విపరీతమైన పీడనం కారణంగా పేలిపోయిన టైటాన్
- అందులోని ఐదుగురూ మరణించారన్న అమెరికన్ కోస్ట్‌గార్డ్
- మృతుల కుటుంబాలకు సంతాపం

వివరాలు 2లో..



## మీరుంటే మేం ఉండం!

కాంగ్రెస్‌కు కేజ్రీవాల్ పార్టీ మరోసారి అల్టిమేటం

- ఢిల్లీ ఆర్డినెన్స్ ను బహిరంగంగా, రాజ్యసభలో కాంగ్రెస్ వ్యతిరేకించాలన్న ఆప్
- ఆర్డినెన్స్ పై కాంగ్రెస్ మౌనం అనుమానాలకు తావిస్తోందని వ్యాఖ్య
- ఆర్డినెన్స్‌ను అందరూ వ్యతిరేకించినా కాంగ్రెస్ కలిసి రావడం లేదన్న ఆమ్ ఆద్మీ

వివరాలు 2లో..

## తెలంగాణ, మధ్యప్రదేశ్, ఛత్తీస్ గఢ్, రాజస్థాన్ లలో మనమే గెలుస్తాం

విపక్షాల సమావేశం కోసం పాట్నా వెళ్లిన రాహుల్, ఖర్గే

పాట్నాలో కాంగ్రెస్ పార్టీ సమావేశంలో పాల్గొన్న అగ్ర నేతలు

బీహార్ లో కాంగ్రెస్ గెలిస్తే దేశమంతా గెలిచినట్టేనన్న ఖర్గే



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** ఈ ఏడాది చివరిలోగా జరగ నున్న తెలంగాణ, ఛత్తీస్ గఢ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ ఎన్నికల్లో మనం గెలవబోతున్నామని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. ఇకపై బీజేపీ ఎక్కడా కనిపించదని జోస్యం చెప్పారు. పేద ప్రజల పక్షాన మనం ఉన్నాం కాబట్టే విజయాన్ని

వివరాలు 2లో..

## ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాలపై రాజ్ భవన్లను ప్రయోగిస్తున్నారు



- పాట్నాలో విపక్షాల సమావేశం
- హాజరైన మమతా బెనర్జీ
- కేంద్రంపై మరోసారి ధ్వజమెత్తిన బెంగాల్ సీఎం
- రాజ్ భవన్ కేంద్రంగా ప్రత్యామ్నాయ పాలన సాగిస్తున్నారని ఆగ్రహం

వివరాలు 2లో..

మునిగిపోయే నావలోకి వెళ్తామంటే..

## ఎవ్వరినీ ఆపబోం

బండి సంజయ్ ఆసక్తికర వ్యాఖ్యలు



- పార్టీ మార్పు అనేది నేతల రాజకీయ ఆలోచనలకు అనుగుణంగానే ఉంటుందన్న బండి సంజయ్
- డిపాజిట్లు రాని, అభ్యర్థులు లేని పార్టీలోకి ఎవరు పోతారని ప్రశ్న
- తమ పార్టీ నుంచి వెళ్లిపోతున్నారంటూ మీడియానే ప్రచారం చేస్తోందని ఆరోపణ

వివరాలు 2లో..

## రాజ్‌నాథ్ కు నాలుగు రిక్వెస్ట్‌లు ఇచ్చాం.. స్పందించి సాయం అందిస్తే సంతోషం



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** కేంద్ర రక్షణ రాజ్‌నాథ్ కు నాలుగు రిక్వెస్ట్‌లు ఇచ్చామని, కేంద్ర ప్రభుత్వం స్పందించి సహాయం అందిస్తే సంతోషిస్తామని మంత్రి కేటీఆర్ అన్నారు. రెండు రోజుల పర్యటన నిమిత్తం ఢిల్లీ వెళ్లిన కేటీఆర్ ఇవాళ కేంద్ర రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ తో సమావేశమయ్యారు. అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రం శరవేగంగా అభివృద్ధి చెందుతోందని, కేంద్రం

వివరాలు 2లో..

## ఉగ్రవాదాన్ని ఉపేక్షించేదిలేదు

మానవాళి మొత్తానికి టెర్రరిజం శత్రువని వ్యాఖ్య

అమెరికన్ కాంగ్రెస్ లో భారత ప్రధాని ప్రసంగం

స్టాండింగ్ ఒవేషన్, చప్పట్లతో మార్మోగిన సభ



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** ఉగ్రవాదం.. మానవాళి మొత్తానికి శత్రువని, దీనిపై జరిపే పోరాటంలో ఎలాంటి ఉపేక్ష చూపబోమని భారత ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. శుక్రవారం అమెరికా చట్ట సభలో కాంగ్రెస్ సభ్యులను ఉద్దేశించి మోదీ మాట్లాడారు.

వివరాలు 2లో..

## డీకే శివకుమార్ తో కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి భేటీ!

- బెంగళూరులో డీకేతో కోమటిరెడ్డి సమావేశం.. చేరికలపై చర్చ
- తన సోదరుడు రాజపాల్ రెడ్డి చేరికపైనా చర్చించినట్లు ప్రచారం
- తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల్లో కీలకంగా మారుతున్న డీకే



వివరాలు 2లో..

## 2024లో మోదీ 300కు పైగా సీట్లతో తిరిగి అధికారంలోకి వస్తారు

విపక్షాలకు అమిత్ షా కౌంటర్

పాట్నాలో ఫొటో సెషన్ నడుస్తోందంటూ ఎద్దేవా

ప్రధాని మోదీని, ఎన్డీయేను సవాల్ చేస్తున్నారు కానీ విజయం తమదేనని ధీమా

బీజేపీ తిరిగి అధికారంలోకి రావాల్సిన అవశ్యకత ఉందని వ్యాఖ్య

వివరాలు 2లో..



## ఫాంహౌస్ కు రోడ్డేస్కోని పేదల ఇండ్లు ముంచిండు



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** తన ఫామ్ హౌస్ కు వెళ్లేందుకు సీఎం కేసీఆర్ అడ్డుగా ఉన్న నిరుపేదల ఇళ్లను కూల్చి వేయించడం దారుణమన్నారు పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి. మేడ్చల్ జిల్లా లక్ష్మాపూర్ లో కుమ్మరి ఎల్లవ్వ అనే మహిళకు కట్టిన తరహాలోనే

వివరాలు 2లో..

## తెలంగాణలో 1,827 స్టాఫ్ నర్సు పోస్టుల భర్తీకి ఆదేశాలు

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** రాష్ట్రంలో నూత నంగా 1,827 స్టాఫ్ నర్సు పో స్టుల భర్తీకి తెలంగాణ ప్రభుత్వం ఆదేశాలు జా రీ చేసిం ది. ఈ మేరకు అను మతులు మంజూరు చేస్తూ శు క్రవారం (జూ న్ 23న) ఆర్థిక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. బోధనాస్ప త్రుల్లో ఖాళీగా ఉన్న పోస్టులను తెలంగాణ మెడికల్ హెల్త్ అండ్ రిక్రూట్‌మెంట్ బోర్డు ద్వారా నేరుగా భర్తీ చేయనున్నట్లు పేర్కొంది. ఈ మేరకు

వివరాలు 2లో..



# కేసీఆర్ కు షాక్ ఇచ్చిన ఆ నలుగురు..!

- మొదటి పేజి తరువాయి
జనతాదళ్ సెక్యూలర్ కీలక నేత కుమారస్వామి, శిరోమణి అకాలీదళ్ చీఫ్ సుఖ్బీర్ సింగ్ బాదల్?లకు ఆహ్వానం పంపలేదని జనతాదళ్ యూనియన్ అధికార ప్రతినిధి కేసీ త్యాగి చెబుతున్నారు. సీఎం కేసీఆర్ తన వెంట ఉన్నారని భావిస్తున్నవారంతా క్రమంగా దూరమవుతుండటం చర్చనీయాంశంగా మారింది. ఖమ్మంలో నిర్వహించిన బహిరంగ సభకు ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్, పంజాబ్ సీఎం భగవంత్ సింగ్ మాన్, కేరళ ముఖ్యమంత్రి, సీపీఎం నేత విజయన్, ఎస్పీ అధినేత అఖిలేశ్? యాదవ్, సీపీఐ నాయకుడు డీ రాజా, కేసీఆర్ మరో మిత్రుడు జార?ండ్ ముక్తి మోర్చా నేత, జార?ండ్ సీఎం హేమంత్ సొరేన్ తదితరులు హాజరయ్యారు. ఆ తర్వాత కేజ్రీవాల్ మాట్లాడుతూ.. కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామంటే వచ్చామని, తమకు ఇది రాజకీయ సమావేశమని తెలియదని ఆప్ అధ్యక్షుడు, ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ ప్రకటించారు.

కొన్నాళ్లు దూరం పాటించిన కేజ్రీవాల్ లిక్కర్ స్కాం కేసుల నేపథ్యంలో కేసీఆర్ కు కాస్త దగ్గరయ్యారు. ఇటీవల హైదరాబాద్ కు వచ్చి ఢిల్లీ పాలనలో ఎల్జీ జోక్యంపై పార్లమెంటు వేదికగా పోరాడేందుకు మద్దతివ్వాలని కేసీఆర్ ను కోరారు. తర్వాత స్పందించిన కేసీఆర్ ప్రగతి భవన్ వేదికగా ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. గవర్నర్ల జోక్యంపైనా మాట్లాడారు. తమ మద్దతు ఉంటుందని చెప్పారు. అదే కేజ్రీవాల్ ఇవాళ పాట్నాలో బీజేపీకి వ్యతిరేకంగా బీహార్ సీఎం నితీశ్? కుమార్ ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరవటం గమనార్హం.

ఇంతకూ కేజ్రీవాల్ కు చెందిన ఆప్ బీఆర్ఎస్ కు మిత్రపక్షమా.. లేక కాంగ్రెస్ పక్షమా..? అన్న చర్చ మొదలైంది. ఇదిలా ఉండగా బీఆర్ఎస్ మరో మిత్ర పక్షం ఎంఐఎం కు కూడా కొత్తగా ఆవిర్భవించనున్న కూటమి నుంచి ఆహ్వానం అందలేదని తెలుస్తోంది. దీంతో ఆ పార్టీ నుంచి ఎవరూ సమావేశానికి వెళ్లలేదు. సీఎం కేసీఆర్ తనకు మిత్ర పక్షాలని, ఆప్త మిత్రులను చెప్పుకుంటున్న వారంతా దూరమవటం గమనార్హం. బీఆర్ఎస్ ను దేశ వ్యాప్తంగా విస్తరించాలని భావిస్తున్న కేసీఆర్ కు ఇది గట్టి దెబ్బేనని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

## ఫాంహౌస్ కు రోడ్డేస్కొని పేదల ఇండ్లు ముంచిండు

- మొదటి పేజి తరువాయి
రాష్ట్ర వ్యాప్తంగా ఇండ్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఇండ్లు కట్టిన చోట కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేయమని ప్రజలను తాము అడుగుతామన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కట్టించిన ముఖ్యమంత్రి కేసీఆర్ కూడా ఓట్లు అడగాలని రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. ఇందిరమ్మ ఇళ్లు కట్టించిన చోట బీఆర్ఎస్ కు డిపాజిట్ గల్లంతు అవుతాయని, అలా జరగకపోతే మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ కో ఆర్డినేటర్లు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, తోటకూర జంగయ్య యాదవ్ ఇద్దరు గుండు కొట్టించుకుంటారంటూ సవాల్ విశారు. ఈ సవాలుకు ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ సవాల్ స్వీకరించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు కట్టించి ఇస్తామని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. ఆరోగ్య శ్రీ పథకం ద్వారా ప్రతి పేదవాడికి కార్పొరేట్ వైద్యం అందిస్తామన్నారు. ఇంటింటికీ 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ అందిస్తామని చెప్పారు. డ్వాక్రా మహిళలకు 2 లక్షల రూపాయల రుణాలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.

## మునిగిపోయే నావలోకి వెళ్తామంటే.. ఎవ్వరినీ ఆపబోం

**హైదరాబాద్ :** బీజేపీ నేతలు ఈటల రాజేందర్, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పార్టీ మారుతారంటూ జోరుగా ప్రచారం సాగుతోంది. ఈ నేపథ్యంలో బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. పార్టీలో నేతల మధ్య విభేదాలు, కొందరు పార్టీ మారుతారంటూ జరుగుతున్న ప్రచారంపై రిపోర్టర్లు ప్రశ్నించగా.. పార్టీ మార్పుపై ఎవరి ఆలోచనలు వారివన్నారు.

"ఎవరి పార్టీ, ఎవరు మారుతారనేది వాళ్ల రాజకీయ ఆలోచనలకు అనుగుణంగానే ఉంటుంది. మునిగిపోయే నావలోకి వెళ్తామనే వాళ్లను మేం ఎవ్వరం ఆపబోం" అని బండి సంజయ్ అన్నారు. రిపోర్టర్ క్లారిటీ కోసం అడిగేందుకు ప్రయత్నించగా.. "బీజేపీ నుంచి ఎవ్వరూ పోరు" అని అన్నారు.

తమ పార్టీ నుంచి వెళ్లిపోతున్నారంటూ మీడియానే ప్రచారం చేస్తోందని ఆరోపించారు. డిపాజిట్లు రాని, అభ్యర్థులు లేని పార్టీలోకి ఎవరు పోతారని ప్రశ్నించారు. ఎన్నికలు వస్తున్నందుకే కేసీఆర్‌కు అమరవీరులు గుర్తొచ్చారని బండి సంజయ్ ఎద్దేవా చేశారు. ఏనాడూ కనీసం అమరవీరులకు జోహార్లు చెప్పలేదని కేసీఆర్ పై మండిపడ్డారు. తెలంగాణలో అరాచక, కుటుంబ పాలనను అంతమొందిస్తామని అన్నారు.

## తెలంగాణలో 1,827 స్టాఫ్ నర్సు పోస్టుల భర్తీకి ఆదేశాలు

- మొదటి పేజి తరువాయి
వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు ట్వీట్ చేశారు. ప్రతి జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయాలనే సీఎం కేసీఆర్ లక్ష్యాన్ని వేగంగా చేరుకుంటున్నామని మంత్రి హరీశ్ రావు చెప్పారు. తెలంగాణ ఏర్పాటుకు ముందు 5 మెడికల్ కాలేజీలు మాత్రమే ఉంటే.. ఇప్పుడు ఆ సంఖ్య 26కు చేరిందన్నారు. వచ్చే ఏడాదిలో మరో 8 మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేసేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. దీంతో పేదలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు చేరువ అవుతుండటంతో పాటు, తెలంగాణ బిడ్డలకు వైద్య విద్య చేరువ అవుతుందన్నారు.

మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేయడంతో పాటు అవసరమైన వైద్యులను, నర్సులను, ఇతర సిబ్బందిని భర్తీ చేస్తున్నామని మంత్రి హరీష్ రావు చెప్పారు. ఇప్పటికే 1061 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్ల భర్తీ ప్రక్రియను పూర్తి చేసి, వారిని టీచింగ్ ఆసుపత్రుల్లో నియమించామని వివరించారు. ప్రస్తుతం 1827 మంది స్టాఫ్ నర్సులను భర్తీ చేస్తామన్నారు. దీంతో ప్రజలకు మరింత నాణ్యమైన వైద్య సేవలు అందుతాయని తెలిపారు. 1827 మందికి ఉద్యోగ అవకాశం కలుగుతుందన్నారు.

## డీకే శివకుమార్ తో కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి భేటీ!

కర్ణాటకలో కాంగ్రెస్ గెలుపు.. తెలంగాణలోని ఆ పార్టీ నేతల్లో జోష్ ని పెంచింది. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయంలో కీలక పాత్ర పోషించిన డీకే శివకుమార్.. తెలంగాణ పాలిటిక్స్ విషయంలోనూ తన 'ట్రబుల్ షూటర్' పాత్ర పోషిస్తున్నారు. షర్మిల పలుమార్లు ఆయనతో భేటీ కావడం.. కాంగ్రెస్ లోకి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు చేరిక విషయంలో చక్రం తిప్పడం చర్చనీయాంశమైంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కర్ణాటకకు వెళ్లి, డీకేతో భేటీ అయ్యారు. బెంగళూరులో సమావేశమైన వీరిద్దరూ.. చేరికలపై ప్రధానంగా చర్చించుకున్నట్లు సమాచారం. తన సోదరుడు రాజగోపాల్‌రెడ్డి తిరిగి కాంగ్రెస్ లో చేరే అంశంపై కూడా చర్చించినట్లు ప్రచారం జరుగుతోంది. కాంగ్రెస్‌లోకి వచ్చే వారి పేర్లు చెప్పనని, అందర్నీ పార్టీలోకి ఆహ్వానిస్తున్నానని గురువారం వెంకట్ రెడ్డి చెప్పడం గమనార్హం.

## 2024లో మోదీ 300కు పైగా సీట్లతో తిరిగి అధికారంలోకి వస్తారు

:పాట్నాలో శుక్రవారం నాటి విపక్షాల భేటీపై బీజేపీ అగ్రనేత అమిత్ షా విమర్శలు గుప్పించారు. అది ఒక ఫోటో సెషన్ అంటూ ఎద్దేవా చేశారు. వారు ప్రధాని మోదీని, ఎన్డీయేను సవాల్ చేస్తున్నారని, ఈ సందర్భంగా వారికి ఓ విషయం చెప్పదలుచుకున్నానని... 2024లో మళ్లీ బీజేపీయే విజయం సాధిస్తుందని, 300కు పైగా సీట్లతో మోదీ మళ్లీ ప్రధాని అవుతారని అన్నారు. ఆయన జమ్ములో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ... 2024లో తిరిగి బీజేపీ అధికారంలోకి రావాల్సిన అవశ్యకత ఉందన్నారు. ఇప్పటి వరకు మోదీపై ఒక్క అవినీతి ఆరోపణ లేదని, అదే సమయంలో కాంగ్రెస్ మాత్రం రూ.12 లక్షల కోట్ల అవినీతిలో కూరుకుపోయిందన్నారు. జమ్మూ కశ్మీర్ సహా వివిధ ప్రాంతాల్లో తీవ్రవాదం తగ్గుముఖం పట్టిందని, ఇందుకు మోదీ పాలనే కారణమన్నారు. జమ్మూ కశ్మీర్ కు చెందిన నేతలు మెహబూబా ముఫ్తీ, ఒమర్ అబ్దుల్లాపై కూడా అమిత్ షా నిప్పులు చెరిగారు. ఇక్కడ 42,000 మంది మృతికి కారణం ఎవరో తెలియదా? అని వారిని నిలదీశారు. కశ్మీర్ వ్యాలీలో తీవ్రవాదాన్ని బీజేపీ ప్రభుత్వం రూపుమాపిందన్నారు.ప్రధాని మోదీ నేతృత్వంలో జమ్ము, కశ్మీర్ అభివృద్ధి చెందుతున్నాయన్నారు. ఇక్కడ ప్రతి పౌరుడికి రూ.5 లక్షల ఉచిత ఆరోగ్య బీమా కల్పించినట్లు చెప్పారు. ప్రధాని మోదీ నేతృత్వంలో సరికొత్త కశ్మీర్ ను చూస్తున్నామన్నారు. అంతకుముందు జమ్ము బీజేపీ కార్యాలయంలో శ్యామాప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా ఆయనకు నివాళులు అర్పించారు.

## రాజ్‌నాథ్ కు నాలుగు రిక్వెస్ట్‌లు ఇచ్చాం.. స్పందించి సాయం అందిస్తే సంతోషం

- మొదటి పేజి తరువాయి
సహాయ సహకారాలు అందించాలని పలు సందర్భాల్లో విన్నవించామని మంత్రి కేటీఆర్ తెలిపారు. కేంద్రం నుంచి ఇప్పటివరకు అందిన సాయం శూన్యమని విమర్శించారు. హైదరాబాద్ శరవేగంగా అభివృద్ధి చెందుతున్న నగరమన్నారు. వ్యాక్సిన్ తయారీకి తెలంగాణ గ్లోబల్ హబ్‌గా మారిందని అన్నారు. హైదరాబాద్ వరదలకు కేంద్రం సాయం చేయలేదన్నారు. హైదరాబాద్‌లో రక్షణ శాఖ భూములు ఉన్నచోట అభివృద్ధి పనులకు ఆటంకం కలుగుతుందన్నారు. ఈ విషయమై ఇప్పటివరకు ఎన్డీయే ప్రభుత్వంలో పనిచేసిన ఐదుగురు రక్షణ మంత్రులను పలుమార్లు కలిశామన్నారు. ఈరోజు మరోసారి రాజ్‌సింగ్‌ను కలిశామని తమ డిమాండ్లను వినిపించామని చెప్పారు. ప్రధానంగా నాలుగు వినతులు ఇచ్చినట్లు తెలిపారు.

డు తింటే.. తండ్రి అవ్వాలనే కల నెరవేరుతుంది "హైదరాబాద్ జూబ్లీ బస్టాండ్ నుంచి రాజీవ్ రహదారి (ఉత్తర తెలంగాణ వైపు) వెళ్లే దారిలో స్కై వెలా నిర్మాణానికి 96 ఎకరాల రక్షణ శాఖ భూమిని కోరాం. దానికి సమానంగా భూమి ఇస్తామని చెప్పారు. అలాగే.. మా వద్ద పట్టి నుంచి నాగ్‌పూర్ హైవే వరకు 18.5 కి.మీ మే స్కైవే నిర్మించేందుకు 56 ఎకరాల స్థలం అడిగారు.భూమి ఇస్తామని చెప్పారు.ఉప్పల్‌లో స్కై వాక్ నిర్మించాం%ా%సోమవారం ప్రారంభిస్తాం.మనం కోరుకుంటున్నాం. మొహిదీపట్నం రైతుబజార్ వద్ద కూడా అలాంటి స్కై వాక్ నిర్మించాలని.. రక్షణ శాఖ స్థలం కూడా ఉందని.. అందులో అర ఎకరం కావాలని కోరారు. హైదరాబాద్ నగరంలో 142 లింక్ రోడ్లు ప్లాన్ చేశాం.. రెండు, మూడు కారిడార్లలో రక్షణ శాఖకు చెందిన భూములు అడ్డు వస్తున్నాయని.. వాటిని కూడా ఇవ్వాలని కోరారు. అలాగే కంటోన్మెంట్ ఏరియాలోని లీజు భూములను జీహెచ్ ఎంసీకి బదలాయిస్తే ప్రజలకు మేలు చేసే కార్యక్రమాలు చేపట్టేందుకు దోహదపడుతుందన్నారు.

సానుకూలంగా స్పందిస్తారని ఆశిస్తున్నాం" అని కేటీఆర్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం స్పందించి సహాయం అందిస్తే సంతోషిస్తామన్నారు. లేకుంటే ప్రజా క్షేత్రంలో తమ తీరును ఎండగడతామన్నారు. మెట్రో రైలు ప్రాజెక్టు విస్తరణకు కేంద్రానికి ప్రతిపాదనలు కూడా ఇచ్చామన్నారు. రేపు వాటిని పరిశీలించాల్సిందిగా కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరీని కోరనున్నట్లు కేటీఆర్ తెలిపారు. ఉత్తరప్రదేశ్‌లోని 10 మెట్రోలకు సాయం అందించిన కేంద్రం తెలంగాణలో హైదరాబాద్‌కు సాయం అందించడం లేదని విమర్శించారు. గుజరాత్‌లో వరదలు వస్తే ఆదుకుంటామని, హైదరాబాద్‌కు ఇంతవరకు సాయం చేయలేదని విమర్శించారు. తెలంగాణ రూపాయిని వెనక్కి తీసుకుంటే కేవలం 46 పైసలు మాత్రమే వెనక్కి వస్తుందన్నారు. దేశంలోని వెనుకబడిన ప్రాంతాలకు వెళ్లినందుకు తెలంగాణ ప్రజలకు సెల్యూట్ చేయాలన్నారు.

## ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాలపై రాజ్ భవన్లను ప్రయోగిస్తున్నారు

పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ మరోసారి కేంద్ర ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వాలపై రాజ్ భవన్ ను ప్రయోగిస్తున్నారని మండిపడ్డారు. రాజ్ భవన్ కేంద్రంగా ప్రత్యామ్నాయ పాలన సాగిస్తున్నారని విమర్శించారు. సీబీఐ, ఈడీ దాడులతో బెదిరింపులకు దిగుతున్నారని ఆరోపించారు. సామాన్యుల బాధలు కేంద్రానికి పట్టవని, రాష్ట్రాలకు నిధుల విడుదలలో పక్షపాతం చూపిస్తున్నారని మమత ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ నల్ల చట్టాలను ప్రయోగిస్తోందని, తాము కూడా దేశభక్తులమేనని స్పష్టం చేశారు. వచ్చే ఎన్నికల్లో కలసికట్టుగా పోరాడతామని అన్నారు. పాట్నాలో బీహార్ సీఎం నితీశ్ కుమార్ నేతృత్వంలో జరిగిన విపక్షాల భేటీకి మమతా బెనర్జీ కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగానే ఆమె పైవ్యాఖ్యలు చేశారు.

## మీరుంటే మేం ఉండం!..

## కాంగ్రెస్‌కు కేజ్రీవాల్ పార్టీ మరోసారి అల్టిమేటం

కేంద్రం తీసుకువచ్చిన ఢిల్లీ ఆర్డినెన్స్‌పై కాంగ్రెస్ తమతో జతకలవాలని అప్పుడే తాము విపక్ష కూటమి సమావేశంలో కలుస్తామని హెచ్చరికలు జారీ చేసిన కేజ్రీవాల్ నేతృత్వంలోని ఆమ్ ఆద్మీ పార్టీ ఈ రోజు ప్రతిపక్ష సమావేశంలో పాలుపంచుకుంది. అయితే కాంగ్రెస్ కు మరోసారి అల్టిమేటం జారీ చేసింది. ఈ బ్లాక్ ఆర్డినెన్స్ ను కాంగ్రెస్ తిప్పికొట్టాలని, లేనిపక్షంలో భవిష్యత్తులో జరిగే విపక్షాల కూటమి సమావేశాలలో తాము పాలుపంచుకునేది లేదని తేల్చి చెప్పింది. ఢిల్లీ ఆర్డినెన్స్ విషయంలో విపక్ష కూటమిలోని కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ మధ్య చిచ్చు రాజుకుంది. పాట్నాలో జరిగిన సమావేశంలో ఆమ్ ఆద్మీ పార్టీ నుండి అరవింద్ కేజ్రీవాల్, భగవంత్ మాన్ లు పాల్గొన్నారు. సమావేశం అనంతరం ఆమ్ ఆద్మీ పార్టీ స్పందిస్తూ... కాంగ్రెస్ కూటమిలో భాగస్వామిగా వ్యవహరించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేసింది. బ్లాక్ ఆర్డినెన్స్ ను కాంగ్రెస్ వ్యతిరేకిస్తూ నిర్ణయం తీసుకోవాల్సిందేనని, లేదంటే ఆ పార్టీ ఉండే కూటమిలో తాము ఉండేది లేదని తేల్చి చెప్పింది.

జాతీయపార్టీ అయిన కాంగ్రెస్ ఎన్నో అంశాలపై నిర్ణయం తీసుకుందని, కానీ ఢిల్లీ ఆర్డినెన్స్ పై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని ఆందోళన వ్యక్తం చేసింది. ఈ ఆర్డినెన్స్ పై కాంగ్రెస్ మౌనం అనుమానాలకు తావిస్తోందని ఆమ్ ఆద్మీ పార్టీ తన ప్రకటనలో తెలిపింది. కాంగ్రెస్ బహిరంగంగా ఆర్డినెన్స్ ను వ్యతిరేకించాలని, అలాగే 31 మంది ఎంపీలు ఉన్నందున రాజ్యసభలో దీనిని తిప్పికొట్టాలని ఆమ్ ఆద్మీ పార్టీ విజ్ఞప్తి చేసింది. లేదంటే కాంగ్రెస్ పాల్గొనే సమావేశాల్లో తాము పాలుపంచుకోమని స్పష్టం చేసింది. కాంగ్రెస్ పార్టీ మినహా ఈ రోజు పాల్గొన్న మిగతా 11 పార్టీలు ఆర్డినెన్స్ విషయంలో తమకు అనుకూలంగా ఉన్నాయని చెప్పింది.

ఢిల్లీ ఆర్డినెన్స్ విషయంలో కాంగ్రెస్ రాజ్యసభలో ఓటింగ్ కు గైర్హాజరు కావాలని భావిస్తోందని, కానీ అలా చేస్తే బీజేపీకి లబ్ధి చేకూరుతుందని తెలిపింది. ఆర్డినెన్స్ ను వ్యతిరేకించడం లేదా సమర్థించడం పార్లమెంటు లోపల ఉంటుందని, సమావేశాలు ప్రారంభమైనప్పుడు దాని గురించి అన్ని పార్టీలు కలిసి చర్చిస్తాయని, కానీ ఇప్పుడు ఇలాంటి పబ్లిసిటీ ఎందుకని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు ఖర్గే అన్నారు. 18 – 20 పార్టీలు కలిసి దేనిని వ్యతిరేకించాలని, దేనిని సమర్థించాలనే అంశంపై చర్చించి, నిర్ణయం తీసుకుంటాయన్నారు.

## వారు చనిపోయారు.. 'టైటాన్' కథ విషాదాంతం

అట్లాంటిక్ మహాసముద్రంలో ఎప్పుడో 111 ఏళ్ల క్రితం మునిగిపోయిన టైటా నిక్ షిప్ శకలాలు చూసేందుకు వెళ్లి గల్లంతైన మినీ జలాంతర్గామి టైటాన్ కోసం చేసిన అన్వేషణ ఫలించలేదు. వారు క్షేమంగా బయటపడాలని ప్రపంచవ్యాప్తంగా ప్రజలు చేసిన ప్రార్థనలు ఫలించలేదు. అందులోని ఐదుగురూ మరణించినట్టు అమెరికన్ కోస్ట్‌గార్డ్ ప్రకటించింది. తీవ్ర పీడనం కారణంగా సముద్ర గర్భంలో సబ్‌మెర్సిబుల్ పేలిపోయిందని, అందులోని వారందరూ మరణించారని తెలిపింది. టైటానిక్‌కు 488 మీటర్ల దూరంలో దాని శకలాలను గుర్తించినట్టు పేర్కొంది. ఈ విషయాన్ని బాధిత కుటుంబ సభ్యులకు కూడా తెలియజేసినట్టు రియర్ అడ్మిరల్ జాన్ మౌగర్ తెలిపారు. టైటానిక్ శకలాలు చూసేందుకు 'టైటాన్'లో వెళ్లిన ఐదుగురు చనిపోయి ఉండొచ్చని అంతకుముందు ఈ యాత్ర నిర్వహించిన ఓషన్‌గేట్ తెలిపింది. ఆ ఐదుగురు నిజమైన అన్వేషకులని, ప్రపంచ మహాసముద్రాల అన్వేషణ, రక్షణలో వీరు ఎంతో అభిరుచిని కలిగి ఉన్నారని పేర్కొంది. ఈ విషాద సమయంలో తమ ఆలోచనలు వారి కుటుంబాలతోనే ఉన్నాయని, ఈ ఘటనకు చింతిస్తున్నట్టు తెలిపింది.

### మృతుల్లో పాక్ బిలియనీర్, ఆయన కుమారుడు

సముద్ర గర్భంలో 12 వేల అడుగుల లోతులో ఉన్న టైటానిక్ నౌక శకలాలను చూసేందుకు గత ఆదివారం కెనడాలోని న్యూఫౌండ్‌ల్యాండ్ నుంచి ఐదుగురు పర్యాటకులతో టైటాన్ బయలుదేరింది. ఇందులో పాకిస్థాన్ బిలియనీర్ షెహజాదా దావూద్ (48), ఆయన కుమారుడు సులేమాన్ (19), యూఏఈలో ఉండే బ్రిటిష్ వ్యాపారవేత్త హమీష్ హార్డింగ్, ఫ్రెంచ్ మాజీ నావికాదళ అధికారి పాల్ హెన్రీ, యాత్ర నిర్వాహకుడు, ఓషన్‌గేట్ వ్యవస్థాపకుడు స్టాక్టన్ రష్ ఇందులో ఉన్నారు.

### సముద్రంలోకి వెళ్లిన కాసేపటికే..

సముద్రంలోకి వెళ్లిన కొంతసేపటికే మదర్‌షిప్‌తో సంబంధాలు కోల్పోయి టైటాన్ గల్లంతైంది. అప్పటి నుంచి దాని కోసం గాలించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. టైటాన్‌లో 96 గంటలకు సరిపడా మాత్రమే ఆక్సిజన్ నిల్వలు ఉండడం, అవి క్షణక్షణానికీ కరిగిపోతుండడంతో ఉత్కంఠ పెరిగింది. నిన్న సాయంత్రం 7.15 గంటలతో ఆక్సిజన్ నిల్వలు నిండుకోవడంతో ఆశలు గల్లంతయ్యాయి. చివరికి అది పేలిపోయినట్టు రిమోట్ ఆపరేటెడ్ వెహికల్ గుర్తించింది. అందులోని ఐదుగురూ మృతి చెందినట్టు అమెరికన్ కోస్ట్‌గార్డ్ ప్రకటించడంతో ప్రపంచవ్యాప్తంగా విషాదం నిండుకుంది.

## తెలంగాణ, మధ్యప్రదేశ్, ఛత్తీస్ గఢ్, రాజస్థాన్ లలో మనమే గెలుస్తాం

- మొదటి పేజి తరువాయి
అందుకుంటామని చెప్పారు. బీజేపీ కేవలం ఇద్దరు, ముగ్గురు వ్యక్తుల కోసమే పని చేస్తుందని విమర్శించారు. విపక్షాల సమావేశానికి హాజరు కావడానికి రాహుల్ పాట్నాకు వెళ్లిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

విద్వేషం, హింసను వ్యాపింపజేస్తూ దేశాన్ని బీజేపీ ముక్కలు చేస్తోందని రాహుల్ మండిపడ్డారు. మనం ప్రేమను, ఐక్యతను వ్యాపింపజేస్తున్నామని చెప్పారు. బీజేపీని ఓడించాలనే లక్ష్యంతో విపక్ష పార్టీలు ఇక్కడకు వచ్చాయని, అందరం కలిసి బీజేపీని ఓడిస్తామని అన్నారు. ప్రస్తుతం దేశంలో సిద్ధాంతపరమైన యుద్ధం జరుగుతోందని... కాంగ్రెస్ పార్టీ 'భారత్ జోడో' ఐడియాలజీతో ముందుకు వెళ్తుంటే... బీజేపీ, ఆరెస్సెస్ లు 'భారత్ తోడో' సిద్ధాంతంతో సాగుతున్నాయని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ డీఎన్ఏ బీహార్ లో ఉందని చెప్పారు. మరోవైపు కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మాట్లాడుతూ... మనం బీహార్ లో గెలిస్తే దేశం మొత్తం గెలిచినట్టేనని అన్నారు.

## ఉగ్రవాదాన్ని ఉపేక్షించేదిలేదు

- మొదటి పేజి తరువాయి
అమెరికా ప్రజా ప్రతినిధులు చప్పట్లతో మోదీకి స్వాగతం పలికారు. మోదీ.. మోదీ అన్న అరుపులతో సభ దద్దరిల్లిపోయింది. భారత సంప్రదాయం ప్రకారం సభికులకు చేతులు జోడించి నమస్కరిస్తూ మోదీ తన ప్రసంగాన్ని ప్రారంభించారు. ఉగ్రవాదంపై భారత్ ఎలాంటి ఉపేక్ష చూపదని, టెర్రరిజాన్ని పెంచి పోషిస్తూ ప్రపంచ దేశాలపైకి వదిలే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ క్షమించబోమని తేల్చిచెప్పారు. అమెరికాలోని ట్విన్ టవర్స్ కూల్చివేత ఘటన (9/11), ముంబైలో దాడుల (26/11) ఘటనలను ప్రస్తావిస్తూ.. రాడికలిజం, టెర్రరిజం మొత్తం ప్రపంచానికి పెను ముప్పుగా మారాయని మోదీ పేర్కొన్నారు. అగ్రరాజ్యంలోని అత్యున్నత సభలో పాకిస్థాన్ ను పరోక్షంగా హెచ్చరించారు. ఉగ్రవాదాన్ని అణచివేయడానికి కఠిన చర్యలు తీసుకుంటున్నా ఇప్పటికీ ప్రపంచానికి ముప్పు తొలగిపోలేదని మోదీ వ్యాఖ్యానించారు. దీంతో కాంగ్రెస్ సభ్యులు లేచి నిలబడి చప్పట్లతో మోదీని అభినందించారు. కాగా, అమెరికన్ కాంగ్రెస్ లో ప్రధాని మోదీ ప్రసంగించడం ఇది రెండవసారి.

# బిజెపి పథకాలు ప్రజల్లోకి వెళ్లేలా ఇంటింటి ప్రచారం.



**గూడూరు మహబూబాబాద్ శుభ తెలంగాణ :**భారతీయ జనతా పార్టీ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి భారతీయ జనతా పార్టీ చేస్తున్న సేవలను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్క పౌరునికి అర్థమైన రీతిలో సమాధానం చెబుతూ ముందుకు నడుస్తున్న బిజెపి పార్టీ యొక్క పథకాలు ప్రజల్లోకి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు కూడా ప్రజల కోసం పాటుపడి వారి జీవితాలలో బిజెపి ప్రభుత్వం వెలుగులను తెస్తుందని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చెల్పూర్ వెంకన్న తెలియపరచడం జరిగింది, అత్యున్నతమైన సేవలందిస్తున్న పార్టీ ఒక్క బిజెపి మాత్రమే అని ఆయన ఘాటుగా స్పందించారు. కేంద్రంలోనే కాదు రాష్ట్రం కూడా బిజెపి పథకాలు అమలవుతున్నాయని ప్రజలకు ఇంకా అందుబాటులో మరికొన్ని పథకాలు రాబోతున్నాయని ఆయన బిజెపి ప్రచారంలో తెలియపరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో గూడూరు మండల అధ్యక్షులు వంకుడోత్.మోతిలాల్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చెల్పూరి.వెంకన్న, మండల ప్రధాన కార్యదర్శి రాసమల్ల.వెంకటేశ్వర్లు, మెరుగు.మల్లయ్య, రెండవ బూతు అధ్యక్షులు అరవింద్ నాయక్, తదితులున్నారు.

# రామకృష్ణ హత్య విచారణను సీబీఐకి అప్పగించాలి...

- రిటైర్డ్ ఎంపీడీవో నల్లా రామకృష్ణయ్య హత్యకు వ్యూహం రచించిన నారాయణపూర్ గ్రామ సర్పంచ్ రవీందర్ రెడ్డి పై కఠిన చర్యలు తీసుకోవాలి...
- ఎన్ హెచ్ ఆర్ సి జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ జంగిటి నరేష్...



**(బచ్చన్నపేట మండల శుభ తెలంగాణ :**జనగామ జిల్లాలోని బచ్చన్నపేట మండలంలో ఇటీవల జరిగిన రిటైర్డ్ ఎంపీడీవో, ఆర్టిఐ కార్యకర్త నల్ల రామకృష్ణయ్య హత్యలో పాల్గొన్న హంతకులను,హత్యకు సూత్రదారులైన వారిని వెంటనే అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) జనగామ జిల్లా అధ్యక్షులు మిన్నలాపురం జలంధర్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జనగామ జిల్లా కేంద్రంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జంగిటి నరేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో లిజిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జంగిటి నరేష్ మాట్లాడుతూ మొదటగ మే నెల 21 వ తేదీన నారాయణపూర్ గ్రామంలో సర్పంచ్ మసపేట రవీందర్ రెడ్డి అధ్వర్యంలో వ్యూహం రచించినట్టుగా శుక్రవారం రోజున ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ప్రస్తావించిన సందర్బంగా రవీందర్ రెడ్డి నీ వెంటనే విచారణ జరిపి నిందితుల జాబితాలో చేర్చాలని ఎన్ హెచ్ ఆర్ సి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జంగిటి నరేష్ డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కు ఎవరికైనా ఉంటుందని, భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను, చట్టాలను అనుసరించి అవినీతి అవినీతి అక్రమార్కులపై సత్యాగ్రహ పోరాటం ద్వారా ఆర్.టి.ఐ చట్టం ద్వారా అవినీతి అక్రమాలను వెలికితీసి, సమాజంలో దోషులుగా చూపిస్తుంటే తట్టుకోలేని వ్యక్తులు ఇటువంటి హత్యలను చేయించడం దుర్మార్గమని ఆవేదన చెందారు. నల్ల రామకృష్ణయ్య దేశానికి సేవ చేసిన రిటైర్డ్ ఎంపీడీవో అని తన శేష జీవితంలో అవినీతి అక్రమాలను వెలికి తీయడానికి రాజ్యాంగం కల్పించిన బ్రహ్మాస్త్రమైన ఆర్టిఐ చట్టం ద్వారా పేద ప్రజల పక్షాన పోరాటం చేస్తున్నారని అన్నారు. ఆర్టిఐ కార్యకర్తను చంపడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని చంపినట్లే అని స్పష్టం చేశారు. నరేష్ మాట్లాడుతూ దోషులను వెంటనే అరెస్టు చేయాలని ఈ హత్యకు సూత్రధారులు అయినటువంటి నాయకులను,ప్రజాప్రతినిధులను ఎంతటి వారైనా చట్టాల ప్రకారం శిక్షించాలని రాష్ట్ర పోలీస్ డిపార్ట్మెంట్కు విజ్ఞప్తి వేశారు. అవినీతి అక్రమాలను కప్పిపుచ్చుకోవడానికి చట్టాలకు భయపడి నిజాయితీని నిరూపించుకోలేక హత్యలకు పాల్పడడం పిరికిపందల చర్యగా అభివర్ణించారు. ఏదేమైనా దోషులను కఠినంగా శిక్షించాలని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత పోలీసు వ్యవస్థ మీద ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బక్క రవి,విజయభాస్కర్,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ గారు మా గ్రామానికి బస్సు ఎక్కడ ఇచ్చిన హామీలన్నీ ఏమైపోయాయి



**టేక్మాల్ శుభ తెలంగాణ :** (బి.జైపాల్ మెదక్ జిల్లా) విద్యా సంవత్సరం ప్రారంబమయ్యింది ఇకనైనా హామీ నెరవేర్చండి స్థానిక ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ హామీ ఇచ్చిన ప్రకారం సంధుల రూటు కుసంగి మీదుగా బస్సు సర్వీసు ప్రారంభించాలని కోరుతున్నాము బస్సు సౌకర్యం లేక స్కూలు కాలేజీ పిల్లలు రైతులకు వ్యాపారులకు ప్రయాణికులకు ఆర్టీసీ బస్సు లేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు గతంలో మీరు ఇచ్చిన హామీ ప్రకారమే మేము మా గ్రామానికి ఆర్టిసి బస్సు సౌకర్యం అడుగుతున్నాము లేని పక్షంలో త్వరలో యువత మరియు విద్యార్థులతో కలిసి పెద్దఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని యూత్ కాంగ్రెస్ టేక్మాల్ మండల అధ్యక్షులు ఏ సంగమేశ్వర్ గౌడ్ అన్నారు

# మహేశ్వరంలో అనాధాల హరిగోస దీక్ష

- అనాధ పిల్లలకు ప్రభుత్వం ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలి
- రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి రావు గళ్ళ బాబు మాదిగ



**శుభ తెలంగాణ :**అనాధ పిల్లలకు ప్రభుత్వం ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి రావు గళ్ళ బాబు మాదిగ అన్నారు.అమ్మానాన్న లేని అనాధ పిల్లల హరిగోశ ధర్నా కార్యక్రమంలో ఎంఎస్పి ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి రావు గళ్ళ బాబు మాదిగ పాల్గొన్నారు. ఈ ధర్నా అమ్మానాన్న లేని అనాధ పిల్లలకు ప్రభుత్వం ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా మండల మండలంలో ధర్నా చేయడం జరిగింది.అమ్మానాన్న లేని అనాధలకు ప్రభుత్వం 6000 పింఛని వాళ్లకి ఇవ్వాలని గురుకుల హాస్టల్ కట్టించాలని వాళ్లకు స్మార్ట్ కార్డు ప్రభుత్వం ఇచ్చి గవర్నమెంట్ ఉద్యోగం కల్పించాలని రాష్ట్ర బడ్జెట్లో అనాధ పిల్లలకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని రంగారెడ్డి జిల్లా తరఫున పోరాటం చేస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మానాన్న లేని అనాధ పిల్లలు కూర్చోవడం జరిగిందని వీళ్లకు సంఘీభావంగా ఎమ్మెస్పీ నాయకులు మదిలేటి మాదిగ శంకర్రావు మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు కన్వీనర్ నరసింహ మాదిగ, కో కన్వీనర్ పోతుగంటి కృష్ణ మాదిగ, జార సురేష్ మాదిగ, మహేశ్వరం నియోజవర్గ నాయకులు నవీన్ మాదిగ, యాచారం మండల అధ్యక్షులు కొమ్ము మహేష్ మాదిగ, ముల్గి మహేష్ తలకొండపల్లి మండల అధ్యక్షులు కిరణ్ పూలే మాదిగ, ఫరక్ నగర్ మండల్ నాయకులు బాలు పాలేటి పవన్ మాదిగ, కొత్తూరు మండల్ మోడీ రమేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సిద్ధి వినాయక ప్రాపర్టీ డెవలపర్స్ మరో మహాద్భుతాన్ని సృష్టించింది...

## సంస్థ ఛైర్మన్ కాసర్ల మహేందర్ రెడ్డి....



**ఎల్బీనగర్ శుభ తెలంగాణ:** రియల్ ఎస్టేట్ రంగంలో తమకంటే ఒక ప్రత్యేకమైన గుర్తింపుని తెచ్చుకుంటూ ఈరోజు అగ్రస్థానంలో కొనసాగుతున్న ఉప్పల్లోని శ్రీ సిద్ధి వినాయక ప్రాపర్టీ డెవలపర్స్ మరో మహాద్భుతాన్ని సృష్టించడం జరిగింది. రియల్ ఎస్టేట్ రంగంలో కనివిని ఎరుగని రీతిలో ఒకటే రోజు ఐదు మెగా వెంచర్లు లాంచ్ చేసుకోవడం జరిగింది.

సంస్థ చైర్మన్ కాసర్ల మహేందర్ రెడ్డి మాట్లాడుతూ... ఒకటే రోజు 5 వెంచర్ల లాంచ్ చేసుకోవటం చాలా ఆనందంగా ఉంది అని కష్టమర్ల అభివృద్ధిని సమస్యను నమ్ముకొని ఉన్న అసోసియేట్ల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని ఈ ఐదు మెగా వంచలన రూపొందించడం జరిగిందని, ప్రతి ఒక్కరికి సొంతింటి కలని నిజం చేయాలనే మహా సంకల్పంతోనే ,

ప్రతి మధ్యతరగతి వారికి అనుకూలమైన ధరల్లోనే ప్రతి వెంచర్ని రూపొందించడం జరిగిందని చెప్పడం జరిగింది.సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నంబూరి రవి మాట్లాడుతూ... ఇప్పటినుంచి ప్రతి వెంచర్ను సైట్ లాంచ్ రోజే హండ్రెడ్ పర్సెంట్ సేల్ చేసుకుని సంస్థ అభివృద్ధికి దోహదపడతామని, షాద్ నగర్లో డ్రీమ్ సిటీ, గోల్డ్ మైన్ పేరుతో రెండు వెంచర్లు, బీబీనగర్ దగ్గర ఎయిమ్స్ కౌంటి హెచ్ఎండిఏ వెంచర్, ఆలేరులో మనీ ప్లాంట్ 4,5 ఫేస్లు, జనగామలో డైమండ్ స్టోన్ ఒక వెంచర్ ఇలా హైదరాబాదు నలదిక్కుల ఐదు వెంచర్ల ఆన్ చేసి మరో చరిత్ర సృష్టించామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సంస్థ మేనేజింగ్ డైరెక్టర్లు శంకర్ రెడ్డి,సత్తిరెడ్డి,రఘుమారెడ్డి, మార్కెటింగ్ చీఫ్ లు జగన్ గౌడ్,హర్షవర్ధన్, ఆంజనేయులు, మార్కెటింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు నగర్ కాలనీ లో నల్ల పోచమ్మ విగ్రహం ప్రతిష్ట



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా శుభ తెలంగాణ :**జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చంద్రబాబు నగర్ కాలనీలో అమ్మవారి ప్రతిష్ట చేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో ఐదో డివిజన్ ఏకే మురుగేష్ కార్పొరేటర్ చేతుల మీదుగా అమ్మవారి విగ్రహం ప్రతిష్ట చేయడం జరిగినది. ఈ యొక్క కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో కాలనీవాసులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బస్తీవాసులందరూ ఏకే మురుగేష్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. శ్రీ నల్ల పోచమ్మ టెంపుల్ దగ్గరుండి కార్యక్రమం చేయించడం జరిగింది మరియు కాలనీ ప్రజలందరూ పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో డోలి నరసింహ పెంటం నాగేష్ సిహెచ్ స్వామి బాలు కృష్ణారెడ్డి తిమ్మప్ప జగన్ సుధాకర్ మాటూరి నరేష్ రమేష్ నరేష్ అజయ్ మరియు మహిళలు పాల్గొన్నారు. ఇట్లు చంద్రబాబు కాలనీ సెక్రెటరీ దామర రాజు గుండు బాలేష్ పెంట గాజుల సత్యనారాయణ నాగరాజసత్యనారాయణ గైక్వాడ్ఆనంద్ ఐదో డివిజన్ అధ్యక్షుడు నరేష్ యాదవ్ దిలీప్ వేణు శ్రీకాంత్ నిఖిల్ సాయి బూరుగు కృష్ణ యాదవ్ అధ్యక్షులుతదిరులు పాల్గొన్నారు.

# చెరువును తలపిస్తున్న నాదర్ గుల్ ప్రభుత్వ పాఠశాల

ఒక్క వర్షానికి ఈ పరిస్థితి ఉంటే

భారీ వర్షాలు పడితే పాఠశాల పరిస్థితి ఏంటి....

విద్యార్థులకు దోమలు కొట్టి, జ్వరాలు వస్తే, బాధ్యులు ఎవరు....

ఆందోళన వ్యక్తం చేస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు

విద్యాశాఖ, అధికారులకు ప్రజాప్రతినిధులకు ఇది కనిపించడం లేదా....



**బాలాపూర్, శుభ తెలంగాణ** చెరువును తలపిస్తున్న ప్రభుత్వ పాఠశాల ఎక్కడో కాదు విద్యాశాఖ మంత్రి నియోజక వర్గం రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల కేంద్రం నాదర్ గుల్ గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారంనాడు మధ్యాహ్నం కురిసిన ఒక్క వర్షానికే చెరువు లాగా మారిపోయింది. రారు నా వర్షాకాలంలో భారీ వర్షాలు పడితే ఈ పాఠశాల పరిస్థితి ఏంటి విద్యార్థుల పరిస్థితి ఏంటి అని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు.రాబోయే రోజుల్లో భారీ వర్షాలు పడితే విద్యార్థులకు దోమలు కొట్టి, ఆరోగ్యాలు పాడైతే, జ్వరాలు వస్తే, కలుషితనీరుకి, పాములు తేళ్లు పురుగులు కుడితే, పరిస్థితి ఏంటి...నిత్యం ప్రతిపక్ష నాయకులు, విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఇదే రూట్లో ప్రయాణిస్తూ ఉంటారు. తక్షణమే విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# త్రివేణి పాఠశాల ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**భద్రాద్రి కొత్తగూడెం శుభ తెలంగాణ :**భద్రాచల%శీ% పట్టణంలో స్థానిక త్రివేణి పాఠశాల 12 సంవత్సరాలు విజయవంతంగా పూర్తి చేసుకొని 13వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా నేడు త్రివేణి పాఠశాలలో ఆవిర్భావ దినోత్సవాన్ని చాలా ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ జంగాల మంజులా మాట్లాడుతూ త్రివేణి ఎదుగుదలకు సహకరించిన పట్టణ ప్రజలు, తల్లిదండ్రులు మరియు శ్రేయోభిలాషులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. త్రివేణి పాఠశాల ఈ ఘన విజయాన్ని సాధించడానికి కారణమైన యాజమాన్య ప్రణాళికను తూచా తప్పకుండా అమలు చేస్తున్న ఉపాధ్యాయ బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా రాబోయే సంవత్సరాలలో కూడా కొత్త కొత్త సృజనాత్మక ఆలోచనలతో త్రివేణి పాఠశాల ముందుకు వెళ్లాలని కొనిఆడారు. ఈ కార్యక్రమంలో ఏవో బాబురావు, వైస్ ప్రిన్సిపాల్ విమల దేవి , అకాడమిక్ ఇంచార్జ్ నరేష్ , క్యాంపస్ ఇన్చార్జ్ సందీప్ రెడ్డి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



**శుభ తెలంగాణ :**ఖమ్మంలోని శుక్రవారం పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నీ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించిన సీరోల్ మండలం చిలుక్కోయలపాడు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఊడుగుల వెంకన్న తూని మాట్లాడుతూ డోర్నకల్ నియోజకవర్గం సమస్యలు గురించి అడిగి తెలుసుకున్నారు

# అఖండ భారత్ స్వాప్నికుడు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ..

- బీజేపీ పూర్వపు జనసంఘ్ వ్యవస్థాపకులు స్వర్గీయ శ్రీ" శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ గారి వర్ధంతి ని బీజేపీ బలిదాన దివస్ పేరు మీద ఏటేటా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది.

**తొర్రూర్ డివిజన్ శుభ తెలంగాణ** ఈ రోజు తొర్రూర్ లో స్థానిక గెస్ట్ హౌస్ సెంటర్ వద్ద బీజేపీ తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పెదగాని సోమయ్య మాట్లాడుతూ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ గొప్ప దేశభక్తుడు అని, కాశ్మీర్ భారత్ లో అంతర్భాగం అని, ఏక్ దేశ్ మే దో నిశాన్,దో విధాన్,లో ప్రధాన్ నహీ ఛలేగా అంటూ కాశ్మీర్ పురి వీధుల్లో ఎలుగెత్తి చాటిన మహోన్నత వ్యక్తి శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ అని,ఆర్టికల్ 370 రద్దు చేయాలని పోరాటం చేసి కాశ్మీర్ జైలులోనే తన ప్రాణాలను తృణ ప్రాయంగా బలిదానం చేసిన గొప్ప సంఘ సంస్కర్త శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ అని కొనియాడారు. జనసంఘ్ పార్టీ ని స్థాపించి అతి తక్కువ సమయంలో దేశమంతా విస్తరింప చేసి బీజేపీ నేటి పటిష్ట స్థితి కి కారణభూతుడని తెలిపారు. ప్రదాని నరేంద్ర మోడీ గారు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ గారి ఆశయ సాధనలో భాగంగా రెండో సారి ప్రధాని పదవి భాద్యతలు చేపట్టగానే ఆర్టికల్ 370 ను రద్దు చేసి ఆయనకు ఘన నివాళి అర్పించారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, జిల్లా కార్యదర్శి పరుపాటి రాం మోహన్ రెడ్డి, నాయకులు పైండ్ల రాజేష్, రాయపురం రాజకుమార్, జలగం రవి, గట్ల భరత్, కుమ్మరి కుంట్ల శివ, నూకల నవీన్,పప్పుశెట్టి సంతోష్, తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు రుణలుమాఫీ చేసి సబ్సిడీపై అన్ని రకాల విత్తనాలు సప్లై చేయాలి-ఏఐకేఎంఎస్ డిమాండ్?




**శుభ తెలంగాణ** :మహబూబాబాద్ జిల్లా బయ్యారం:.....అఖిల భారత రైతు కూలి సంఘం రాష్ట్ర కార్యవర్గం ఇచ్చిన పిలుపులో భాగంగా శుక్రవారం బయ్యారం మండల కేంద్రంలో అఖిల భారత రైతు కూలి సంఘం బయ్యారం మండల కార్యవర్గం ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ. వ్యవసాయ సీజన్ ప్రారంభమైన రోహిణి కార్తె దాటిపోయినప్పటికీ విత్తనాలు ఎరువులు, రుణాలపై క్షేత్రస్థాయిలో ప్రభుత్వాలు రైతాంగానికి బ్యాంకు రుణాలతో పాటు విత్తనాలు. ఎరువులు, అందుబాటులో ఉంచాలి. ప్రణాళిక ప్రకటించలేదు గతంలో మొక్కజొన్నవద్దని. వరి వేయవద్దని రైతులను గందరగోళపరిచారు. నీటి సరఫరాను బట్టి ఏ ప్రాంతంలో ఏ పంట పండించాలో వ్యవసాయ శాఖ ఇప్పటికి ప్రకటించలేదు. ఏరువాక ప్రారంభంలోని విత్తనాలు సిద్ధం చేయాలి ఏ పంటకైనా విత్తనాలే కీలకం ఉత్పాదకం నాణ్యమైన విత్తనంతో 30% అధిక దిగుబడి వస్తుంది గతంలో రైతు తనకు కావలసిన విత్తనాన్ని తన సాగు భూముల్లోనుంచే ఉత్పత్తి చేసుకునేవాడు. విత్తన ఉత్పత్తిదారుడైన రైతును కార్పొరేట్ సంస్థలకు వినియోగదారునిగా చేశాయి. గతంలో ప్రభుత్వ సంస్థలైన తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ ఆక. మార్క్ఫెడ్. ఆయిల్ ఫెయిడ్. రైతులకు కావలసిన విత్తనాలను సరఫరా చేసేవి నేడు ఆ సంస్థలన్నీ. మహికో .మోన్ శాంటో తదితర కంపెనీల చేతులలో బంధీలయ్యాయి స్థానిక కావేరి నూజివీడు విత్తన కమిటీ విత్తన కంపెనీలు కూడా కార్పొరేట్ కంపెనీలకు దళారులుగా తయారయ్యాయని అన్నారు. ఈ పరిస్థితిని నివారించాలి. తక్షణమే గ్రామా యూనిట్ గా తీసుకొని ఎవరికి ఏ విత్తనం కావాలో .ఎరువులు ఎంత అవసరమో. పెట్టుబడి కావాల్సిన రుణసౌకర్యం తక్షణమే రైతులందరికీ అందివ్వాలని అఖిల భారత రైతు కూలి సంఘం డిమాండ్ చేస్తుంది. వాస్తవ సాగుదారులైన కౌలు రైతులతో పాటు పోడు సాగుదారులందరికీ ఇన్పుట్ సబ్సిడీలు. పంట నష్టపరిహారం. పంట రుణాలు తక్షణమే అందజేయాలి. అన్ని రకాల విత్తనాలను సబ్సిడీలపై ఇవ్వాలని. క్రిమిసంహారక మందులు సరఫరా చేసిన కంపెనీలను. అమ్మిన వ్యాపారస్తులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నాం. రైతుల పాత రుణాలను మాఫీ చేసి కొత్త రుణాలనుఆర్.బి.ఐ నిబంధన మేరకు రైతాంగానికి 18 శాతం పంట రుణాలు వెంటనే అందజేయాలి. సమగ్ర పంటల బీమా పంటలన్నింటికీ వర్తింపజేయాలి. పోడు సాగుదారులందరికీ పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. ఈ ధర్నా కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలి సంఘం మండల ప్రధాన కార్యదర్శి తోకల వెంకన్న .కొత్త రామదాసు. నందగిరిసత్యం. దార పాపారావు. నిమ్మరబోయిన సహదేవ్. గుడిపోయిన రమేష్ ఉప్పరపల్లి మల్లేశం. రావుల బిక్షం. కీర్తి నాగేశ్వరరావు. కన్యబోయిన శ్రీనివాస్. అజ్మీర తూలిస్య.ఉడుగుల ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ కు హామీలు ఇవ్వడమే తెలుసు అమలు చేయడం తెలియదు...

- ప్రజలను మభ్యపెట్టడానికి హామీల ప్రకటన
- గత కాంగ్రెస్ ప్రభుత్వ ఉన్నప్పుడే అభివృద్ధి
- టీపీసీసీ కార్యదర్శి ఎలిమేటి అమరేందర్ రెడ్డి



**శుభ తెలంగాణ** :కెసిఆర్ కు హామీలు ఇవ్వడమే తెలుసు అమలు చేయడం తెలియదని టీపీసీసీ కార్యదర్శి ఎలిమేటి అమరేందర్ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా అమరేందర్ రెడ్డి మాట్లాడుతూ ఇటీవల తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుమ్మలూరు గ్రామంలో హరితోత్సవం కార్యక్రమంలో భాగంగా కేసీఆర్ పర్యటించారు.ఏర్పాటుచేసిన బహిరంగ సభలో కేసీఆర్ అనేక హామీలు ఇచ్చారని గుర్తు చేశారు. గతంలో ఉప ఎన్నికల సందర్భంగా అనేక బహిరంగ సభలలో కేసీఆర్ అనేక హామీలు ఇచ్చారు ఉప ఎన్నికల ఇచ్చిన హామీలు నేటి వరకు అమలు కాలేదని అమరేందర్ రెడ్డి గుర్తు చేశారు. మరి ఇప్పుడు మళ్లీ మహేశ్వరంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో అనేక హామీలు ఇచ్చారు హామీలను అమలు చేయడం కేసీఆర్ కు తెలియని ప్రకటనలు చేయడం వరకే తెలుసు అని అన్నారు. మహే శ్వరం నియోజకవర్గంలో రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి హాయంలో జరిగిన అభివృద్ధి పనులు తప్ప బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఏమి చేశారని ప్రశ్నించారు.ఈ ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ ఎయిర్ పోర్టు, ఔటర్ రింగ్ రోడ్డు,తదితర భారీ ప్రాజెక్టులు తెచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే నని గుర్తుచేశారు. కెసిఆర్ తమ స్వంత ప్రాంతాలై వైపు ప్రజారంజకమైన ప్రాజెక్టులు తీసుకు పోతు మహేశ్వరం ప్రాంతంలో విషతుల్యమైన వంటి
ప్రాజెక్టులు తీసుకువస్తున్నారని ఆయన ఆరోపించారు. ఎల్బీనగర్ ప్రాంతంలో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న సీరిస్ వంటి ప్రాజెక్టును తరలించలేని ఈ ప్రభుత్వం మహేశ్వరం ప్రజలకు ఎలా న్యాయం చేస్తారని ప్రశ్నించారు. నగరానికి అతి దగ్గరలో ఉన్న మహేశ్వరం ప్రాంతము అభివృద్ధి పూర్తిగా వెనకబడిందని,మహేశ్వరం నియోజకవర్గంలోని పలు ప్రాంతాల గ్రామాలు పట్టణాలలో రియల్ ఎస్టేట్ ద్వారా కోట్లాది రూపాయాల అదాయం ప్రభుత్వానికి వస్తున్న అందులో సగం కూడా మహేశ్వరం నియోజకవర్గంలో ఖర్చు
చేయడం లేదని ఆయన విమర్శించారు. స్థానికంగా మంత్రి సబితా ఇంద్రారెడ్డికి ప్రజావ్యతిరేకత కారణంగా ఓటమి పాలవుతారనే ఉద్దేశంతోనే మూడు మాసాలముందు ఇలాంటి ప్రకటనలు చేస్తున్నారని ఆయన విమర్శించారు.మహేశ్వరంలో ఓటమి భయంతోనే కేసీఆర్ హామీల ప్రకటన చేశారని ఎన్ని హామీలు ప్రకటించిన గెలుపు మాత్రం కాంగ్రెస్ పార్టీ దే అని అమరేందర్ రెడ్డి అన్నారు.

## దాత-సేవా ట్రస్ట్ ఆధ్వర్యం లో సహాయం అందజేత



**తొర్రూర్ డివిజన్ శుభ తెలంగాణ** :తొర్రూర్ మండలము లోని, వెంకటాపురం గ్రామం లో వెంకటాపురం సేవా ట్రస్ట్ వ్యవ స్థాపకులు కొండ యాకన్న ఆధ్వర్యం లో దాత పుప్పాల ఉపేందర్ పది వెయ్యిల-(10,000/)రూపాయల సహకారం తో వారి తండ్రి పుప్పాల సోమయ్య 27,వ వర్ధంతి సందర్భం గా వెంకటాపురం గ్రామం లోని కేవుల తండ ప్రాథమిక పాఠశాల కు,అంగన్ వాడి కేంద్రాల కలిపి సన్న బియ్యం,చికెన్ తోటి మధ్యాహ్న భోజనం విద్యార్థుల కు ఏర్పాటు చేయడం జరిగింది.అదే విధంగా నోట్ బుక్స్,పలుకలు,పెన్నులు,పెన్సిల్స్ విద్యార్థులకు అంద జేయడం జరిగింది.ఈ సందర్భం గా కొండ యాకన్న మాట్లాడుతూ గ్రామం లో కూడ వృద్ధులకు గొడుగులు,వాటర్ క్యాన్లు, బకెట్లు,పండ్లు,టీషర్ట్ లు ఉపేందర్ సహకారం తో 20 మందికి అంద జేయడం జరిగింది.గ్రామం లోని దాతల సహకారం తో వెంకటాపురం సేవా ట్రస్ట్ ద్వార ఇక ముందు కూడ మంచి కార్యక్రమాలు చేస్తానని,సేవా ట్రస్టు ద్వార మంచి కార్యక్రమాలు చేయడానికి ముందు కొచ్చిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్య వాదములు తెలిపారు. కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్ రెడ్డి,రఘు,అంగన్ వాడి టీచర్
వెంకటలక్ష్మి,బొలగాని.మహేష్,ధారావత్.రమేష్,సుధాకర్,సుమన్,వెంకన్న,సాయి,శివ,బొలగాని.శీను,సుధాగాని.సోమన్న, తదితరులు,పాల్గొన్నారు.

## మాలలకు ఐదు ఎకరాల్లో భవనం కేటాయించాలని మంత్రితో చర్చ



**ఇబ్రహీంపట్నం, శుభ తెలంగాణ** :హైదరాబాద్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో షెడ్యూల్ కాస్ట్ మంత్రి కొప్పుల ఈశ్వర్ తో మాలల జేఏసీ ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాదులో మాలలకు భవనం ఐదు ఎకరాల్లో నిర్మించాలి .అలాగే వివిధ సమస్యల పైన మంత్రితో చర్చించడం జరిగింది.మంత్రి సంబంధిత అధికారులతో చర్చించి మీకు న్యాయం జరిగేలా చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో జేఏసీ అధ్యక్షులు చెరుకు రామచంద్రర్,మాల మహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి,రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చిక్కుడు గుండాలు, నల్గొండ జిల్లా నాయకులు బెజ్జం సాయి, చిక్కుడు శేఖర్,తలారి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణాలో ఇంటింటికి బిజెపి కార్యక్రమం



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా శుభ తెలంగాణ** :మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా,రెండవ రోజు దాదాపు 150 ఇండ్లకు పైగా ఇంటింటా ప్రచారంలో పాల్గొనడం జరిగింది.. ఈ కార్యక్రమాన్ని పెద్ది కొంపల్లి మోహన్ రెడ్డి ఉదయం 9:30 గంటలకు శేషాంక్ ఎంక్లేవ్ ఆంజనేయస్వామి ఆలయం వద్ద కొబ్బరికాయ కొట్టిన అనంతరం ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తూ ఇంటింటా ప్రచారంలో మాజీ రాష్ట్ర బీజేపీ ఉపాధ్యక్చులు సంగారెడ్డి బీజేపి ఇంచార్జ్ కొంపల్లి పెద్ది మోహన్ రెడ్డి.దమ్మాయిగూడ పురపాలకసంఘం లోని వివేకానంద శక్తీ కేంద్ర ఇంచార్జ్ మరియు మేడ్చల్ జిల్లా బీజేపి అధికారప్రతినిధి గాలి సంపత్ కుమార్ యాదవ్,252 బూత్ అధ్యక్షులు, మేడ్చల్ జిల్లా కిసాన్ మోర్చా సోషల్ మీడియా ఇన్చార్జ్ తోట నరేష్ పటేల్ ఆధ్వర్యంలో 250,251,252, పోలింగ్ భూత్ లలోని ఇంటింటికి వెళ్లి ప్రధాని నరేంద్రమోదీ 9 సంవత్సరాల సుపరి పాలనలో దేశ ప్రజల అభ్యున్నతి కొరకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు మరియు విజయాలపై ప్రచార కరపత్రాలను, ప్రజలకు వివరిస్తూ వారి కష్టాలను తెలుసుకుంటూ వారికీ భరోసానిస్తూ అవగాహనా కల్పించడం జరిగింది.
దేశ ప్రజల జీవన ప్రమాణాలు పెంపొంచడమనే అంశాలే మోడీ సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలకు ఆలంబన...
భారతదేశ 75 సంవత్సరాల స్వాతంత్ర్య భారత చరిత్రలో కేవలం ఓట్ల కొరకు తెచ్చిన సంక్షేమ పథకాలు మరియు నేతల కమిషన్ల కొరకు తెచ్చిన అభివృద్ధి కార్యక్రమాలు తప్పించి ప్రజల కోణంలో పనిచేసిన పాలకులు కేవలం అటల్ జీ మరియు మోడీ మాత్రమే అని బిజెపి రాష్ట్ర నాయకులు కొంపల్లి మోహన్ రెడ్డి అన్నారు,ఒకవైపు దేశ ప్రజల కోసం పరితపిస్తూ మరొకవైపు దేశ ఖ్యాతిని ఇనువడింపజేసెలా ప్రపంచ దేశాల నాయకత్వం మొత్తం భారతదేశం పట్ల అచంచల గౌరవ మర్యాదలు చుపించెలా చేస్తూ మన అందరినీ గర్వ పడేలా చేస్తున్న మోడీ పథకాలు తెలంగాణ రాష్ట్రంలో కింద వరకు చేర్చుతూ వారందరూ మళ్ళీ మోడీ పాలనకు మద్దతు నిచ్చెలా,ఈ రాష్ట్రంలో ఎన్నికల సంవత్సరంలో కెసిఅర్ అవినీతి అసమర్థ పాలనకి చరమగీతం పాడడానికి బిజెపి తెలంగాణ శాఖ మొదలు పెట్టిన మహత్తర కార్యక్రమం మహా జన పంపర్క్ అభియాన్ అని కొనియాడారు....ఈ యొక్క
ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు సుజాత నాయక్, జిల్లా మహిళా మోర్చా కార్యదర్శి సాహితి, జిల్లా మహిళా మోర్చా సోషల్ మీడియా కన్వీనర్ పద్మావతి,దమ్మాయిగూడ ఓబీసీ మోర్చా అధ్యక్షులు ఆంజనేయులు, దమ్మాయిగూడ మున్సిపాలిటీ కిసాన్ మోర్చా అధ్యక్షులు సురేందర్ రెడ్డి, 251 భూత్ ప్రధానకార్యదర్శి శేఖర్ బీజేపి సీనియర్ నాయకులు రగునాథ్ సింగ్,మరియు ఎస్. వెంకట్ రెడ్డి.బాలాజీనగర్ కాలనీ అధ్యక్షులు బిక్షపతి గౌడ్, ప్రధాన కార్యదర్శి శంకర్ పటేల్ ,భవాని నగర్ కాలనీ అధ్యక్షులు కొమురయ్య, శషాంక్ ఎంక్లేవ్ కాలనీ అధ్యక్షులు ప్రో. వెంకట్రామయ్య , ప్రధాన కార్యదర్శి తోట నరేష్, ఉపాధ్యక్షులు మల్లికార్జున్ రావు కోశాధికారి ప్రతాప్ గౌడ్ బిజెపి సీనియర్ నాయకులు డాక్టర్ ఆంజనేయులు సుబ్బయ్య శ్రీనివాస్ మహేశ్వర్ రెడ్డి రవీందర్ రెడ్డి లలిత్ సుధాకర్ సుధీర్ , పలు కాలనీల వాసులు 251,252 భూత్ లలోని సభ్యులు బీజేపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.



## అర్హులైన వారందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టించాలి...

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎండి యాకుబ్..

**తొర్రూర్ డివిజన్ శుభ తెలంగాణ** : అర్హులైన నిరుపేదలందరికీ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టించి ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎండి యాకు ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం రోజు తోరూర్ మండలం కంటయపాలెం గ్రామంలో ప్రజాసంఘాల పోరాట వేదిక తోరూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో కంటయపాలెం లో ఇంటింటికి సర్వే నిర్వహించడం జరిగింది. సర్వే కి వెళ్ళిన బృందానికి ప్రజలు సమస్యలు తెలియజేయడం జరిగింది అనంతరం యాకుబ్ మాట్లాడుతూ, ప్రభుత్వం ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చిందని, హామీలు అమలు చేయడంలో మాత్రం ప్రభుత్వం విఫలమైందని వారు ప్రభుత్వానికి గుర్తు చేశారు. ఎన్నికల ముందు అర్హులైన పేదలందరికీ డబల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టిస్తామని హామీ ఇచ్చారు. కానీ గ్రామంలో 22 ఇండ్లు మాత్రమే కట్టి చేతులు దులుపుకున్నారని, మిగతా నిరుపేదల సంగతి ఏంటని, వారు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. దళితులకు మూడెకరాల భూమి దళిత బంధు పథకాలు, హామీలకే పరిమితమైన ఈ తప్ప అమలుకు మాత్రం నోచుకోలేదని వాటిని వెంటనే అర్హులైన వాళ్లందరికీ ఇప్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గృహలక్ష్మి పథకం కింద మూడు లక్షల రూపాయలు ఇస్తే ఇల్లు ఎలా పూర్తవుతుందని, డబల్ బెడ్ రూమ్ సగం కూడా పూర్తి కాదని ప్రజలు ఆందోళన చెందుతున్నారని వారు అన్నారు. డబల్ బెడ్ రూమ్ నిర్మించాలని అంటే 10 లక్షల రూపాయలు మంజు ప్రభుత్వ నుండి మంజూరు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి కూడా ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా ఇవ్వకుండా, పేదలను ఇంకా ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. స్వయానా గౌరవనీయులు పంచాయతీరాజ్ శాఖ మంత్రివర్యులు దయాకర్ రావు దత్తత తీసుకున్న గ్రామంలోని సమస్యలకు నిలయంగా ఉంటే మిగతా గ్రామాల పరిస్థితి ఏంటి అని వారు ప్రశ్నించారు. ఇప్పటికైనా మంత్రిగారు చొరవ తీసుకొని పై సమస్యలన్నిటిని వెంటనే పరిష్కరించాలని లేనియెడల ప్రజాసంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో ప్రజలందరినీ కూడగట్టి పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ గజ్జి రామ్మూర్తి, రైతు సంఘం మండల అధ్యక్షులు జన్నపురెడ్డి సోమిరెడ్డి, మహిళా సంఘం మండల అధ్యక్షురాలు మనేమ్మ, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి బోర స్వామి, జితేందర్ రెడ్డి, నాగన్న, ఉమా తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ ఎల్లన్న ఆశయ సాధనకై ఉద్యమిద్దాం

సిపిఐ ఎంఎల్ ప్రజాపందా



**మహబూబాబాద్ జిల్లా బయ్యారం శుభ తెలంగాణ** :. అజ్ఞాత దళ కమాండర్ కామ్రేడ్ చంద్ర కృష్ణమూర్తి (ఎల్లన్న) 27వ వర్ధంతినీ పురస్కరించుకొని
శుక్రవారం బయ్యారం మండల కేంద్రంలో సిపిఐ ఎంఎల్ ప్రజాపంద బయ్యారం సంయుక్త మండల కమిటీ ఆధ్వర్యంలో27వ వర్ధంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం ఉద్దేశించి సిపిఐ ఎంఎల్ ప్రజాపంద బయ్యారం సంయుక్త మండల కార్యదర్శి బిల్లా కంటి సూర్యం మాట్లాడుతూ 1996 జూన్ 23న ఉమ్మడి వరంగల్ జిల్లా పాకాల కొత్తగూడం మండలం లడాయి గడ్డ వద్ద పోలీసుల బూటకు ఎన్కౌంటర్లో కామ్రేడ్ ఎల్లన్న అమరత్వం చెందాడని అన్నారు రివిజనిజాన్ని అతివాదాన్ని తీవ్రంగా వ్యతిరేకించి ప్రజా యుద్ధ పంథాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లి ఆ విప్లవ పంథా కోసం మరణించాడు ఉమ్మడి వరంగల్ జిల్లా ఏజెన్సీ ప్రాంతాలలో ఆదివాసి గిరిజన సమస్యలపై వారి దోపిడీ పీడనపై గిరిజన ప్రజలను చైతన్యం చేసి వారి హక్కుల కోసం పోరాడిన విప్లవకారుడు ఎల్లన్న అన్నారు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని గిరిజన పేద ప్రజల కు పోడుభూమిని కొట్టించి పేద ప్రజల జీవనానికి తోడ్పడ్డాడని నమ్ముకున్న విప్లవ సిద్ధాంతం కోసం ఉద్యమంలో తన విలువైన ప్రాణాలను తృణ పాయంగా ఈ పేద ప్రజల కోసం అర్పించాడు అని అన్నారు ఎల్లన్న వేసిన బాటలో ఆయన ఆశయాలను ముందుకు తీసుకుపోవడం కోసం ప్రజలు ఉద్యమాలకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు
ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ ప్రజాపంద బయ్యారం సంయుక్త మండల కమిటీ సభ్యులు పూజల లచ్చయ్య బయ్యారం టౌన్ కమిటీ సభ్యులు ముత్యాల భద్రయ్య ,బత్తుల ధనంజయ రాముడు, ప్రభాకర్ నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మేత కోసం వెళ్లిన ఆవు.. కరెంట్ షాక్‌తో మృతి

**శుభ తెలంగాణ** :ఆరుగాలం శ్రమించే అన్నదాతకు అండగా నిలిచిన ఓ మూగ జీవి అర్ధంతరంగా తనువు చాలించింది. విద్యుత్ షాక్ రూపంలో మృత్యువు ఆ ఎద్దును కబళించింది. తనను నమ్ముకున్న రైతుకు దూరం చేసింది. ఈ సంఘటన మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండలం చిన్నవంగర గ్రామంలో జరిగింది. గ్రామానికి చెందిన జలగం సర్వయ్య పశువుల కోసమై గ్రామా సమీప కొట్టం లో ఉన్న మేత కోసం పశువులను వదలడంతో గ్రామం పక్కనే ఉన్న ట్రాన్స్ఫార్మర్ కు వేలాడుతున్న తీగలకు తగిలి ఆవు అక్కడికక్కడే మృతి చెందింది .అది చూసిన రైతు బోరుమన్నాడు . ఈ ఆవు రైతు సర్వయ్య ఆవు ఖరీదు సుమారు రూ.45 వేలు ఉంటుందని. ఆవు మృతితో రైతుకు నష్టం వాటిల్లినట్లు వాపోయాడు. ఎవరైనా సాయం చేయాలని కోరుతున్నాడు.ఇది కేవలం విద్యుత్ సిబ్బంది చేస్తున్న నిర్లక్ష్యం వల్లనే నా ఆవులు మృతి చెందిందని వాపోయాడు ఇప్పటికైనా గ్రామం సమీపంలో ఉన్నందున ఇంకా పలు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ట్రాన్స్ఫార్మర్ చుట్టూ సేఫ్టీ గా కంచ వేయాలని కోరారు ఇంతకుముందు కూడా ఇక్కడ పలు ప్రమాదాలు జరిగాయని తెలియజేశారు. సమీప పొలాల్లో పనిచేస్తున్న రైతుల ను గుర్తించి అధికారులకు సమాచారం ఇచ్చి విద్యుత్ ప్రమాదాలను అరికట్టాలని. విన్నవించుకున్నాడు.

Edited, Printed, Published & Owned by Sri N.C. Shekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :N.C.Shekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com